క్లుప్తంగా

పారిశుద్ధ్య పనులను అడ్డుకున్న కార్మికులు

కూసుమంచి: కూసుమంచి గ్రామ పంచాయతీలో ఆదివారం తాత్కాలిక కార్మికులతో పారిశుద్ధ్య పనులు చేపడుతుండగా సమ్మెలో ఉన్న కార్మికులు అడ్డుకున్నారు. తమ డిమాండ్ల సాధనకు గ్రామ పంచాయతీ కార్మికులు కొన్ని రోజులుగా సమ్మె చేపట్టిన సంగతి తెలిసిందే. కాగా గ్రామ కార్యదర్శి శంకర్ కూలీలను ఏర్పాటు చేసి ప్రభుత్వ ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా చెత్తను ఎత్తివేస్తుండగా సమ్మెలోని కార్మికులు వచ్చి పనులను అడ్డుకున్నారు. గ్రామ కార్యదర్శితో వాగ్వాదానికి దిగారు. తమ సమస్యల పరిష్కారానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు

ఖమ్మంరూరల్: మండలంలోని తెల్దారుపల్లి శివారు తండా నుంచి ముదిగొండ వరకు రోడ్డు నిర్మాణానికి గిరిజన శాఖామంత్రి సత్యవతి రాథోడ్ రూ. 5 కోట్లు మంజూరు చేసినట్లు సర్పంచ్ ఎస్.కోటయ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు మంత్రికి సర్పంచ్, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

నేడు ఉచితవైద్య శిబిరం

రఘునాథపాలెం: మండలంలోని కోయచలక పాఠశాలలో సోమవారం ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేసినట్లు సర్పంచ్ మాధంశెట్టి హరిప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. లేబర్‌కార్డు ఉన్న వారికి ఈఉచిత హెల్త్ క్యాంప్ సద్వినియోగం చేసుకోవాలన్నారు. క్యాంపులో 50 రకాలపైగా పరీక్షలైన బీపీ, షుగర్, థైరాయిడ్, విటమిన్-డి, ఊపిరితిత్తులు, కిడ్నీ, లివర్, గుండె, బ్లడ్‌గ్రూప్ క్యాన్సర్స్, ఎలర్జీ తదితర వైద్య పరీక్షలు చేస్తారని ఈ అవకాశంను లేబర్ కార్డు కలిగిన వారు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కోరారు.

శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

కూసుమంచి: తెలంగాణా రైతు సంఘం ఆధ్వర్యంలో సోమ, మంగళవారాల్లో మండలంలోని మల్లేపల్లి బీకేఆర్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించే రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని జిల్లా నాయకులు మల్లెల సన్మంతరావు, మండలాధ్యక్షుడు తోటకూరి రాజు ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. తొలిరోజు శిక్షణ కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యేలు జూలకంటి రంగారెడ్డి, నంద్యాల నర్సింహారెడ్డి పాల్గొని ప్రసంగించనుండగా, రెండో రోజు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పోతినేని సుదర్శన్, జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు పలు అంశాలపై ప్రసంగిస్తారని, ఈ తరగతులను విజయవంతం చేయాలని కోరారు.

రేపు పార్లమెంట్ కమిటీ ప్రమాణ స్వీకారం

ఖమ్మం అర్బన్: ఈ నెల 18న టీడీపీ ఖమ్మం జిల్లా పార్లమెంట్ కమిటీ ప్రమాణ స్వీకార మహోత్సవం, జనరల్ బాడీ సమావేశం పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు పార్టీ నాయకులు, సభాధ్యక్షులు డాక్టర్ రామనాథం అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఈ సమావేశానికి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్, క్రమశిక్షణ కమిటీ సభ్యులు భంటు వెంకటేశ్వర్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కిలి ఐలయ్యలు హాజరవుతారన్నారు. ఈ సమావేశంలో నాయకులు కూరపాటి వెంకటేశ్వర్లు, కనగాల సాంబశివరావు, నాగండ్ల మురళీ, కాపా కృష్ణమోహన్ తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	బేబీ
వినోద	నాయకుడు
సాయిరాం	సామజవరగమన
ఆదిత్య	మిషన్ ఇంపాసిబుల్ (తెలుగు)
శ్రీనివాస	మహావీరుడు

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	114	బచ్చలికూర	4
వంకాయ	26		10
బెండకాయ	30	పాలకూర	3
పచ్చిమిర్చి	90		10
కాకర	60	చుక్కకూర	3
బీర	36		10
దొండ	20	తోటకూర	4
పొట్లకాయ	50		10
దోసకాయ	50	గోంగూర	2
చిక్కుడు	60		10
గోరుచిక్కుడు	36	మెంతికూర	4
క్యాబేజీ	36		20
క్యాలీఫ్లవర్	50	కొత్తిమీర	1
ఆలుగడ్డ	26		30
చామగడ్డ	50	పుదీన	1
క్యారెట్	40		20
క్యాప్సికం	90	-ఖమ్మం వ్యవసాయం	

కళతప్పుతున్న వెలుగుమట్ల

తరుచూ ఆహుతవుతున్న పార్కు

- నాలుగైదేళ్లుగా జరుగుతున్నా పట్టించుకోని అధికారులు
- ముందస్తు ప్రణాళికలు రూపొందించని వైనం
- చర్యలు తీసుకోవాలని పర్యాటకుల వేడుకోలు



మంటలను అదుపు చేస్తున్న అగ్నిమాపక సిబ్బంది (ఫైల్)

ఖమ్మంఅర్బన్: నగరంలో వందలాది ఎకరాల్లో ఉన్న అటవీ పార్కు(వెలుగుమట్ల) తరచుగా అగ్ని ప్రమాదాలకు ఆహుతవుతోంది. పట్టణ ప్రజలకు ఆహ్లాదకర వాతావరణాన్ని అందించాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ పార్కులో ఏదో ఒక రూపంలో అగ్నిప్రమాదం చోటు చేసుకొని పార్కులోని పచ్చదనం తగలబడడంతో పాటు కొంతమేర ఆస్తి నష్టాన్ని కూడా చవిచూడాల్సి వస్తోంది.

వందల సంఖ్యలో పర్యాటకులు

పట్టణ ప్రజలు సరదాగా గడిపేందుకు వీలుగా నగరంలో కొన్నేళ్ల క్రితం వందల ఎకరాల్లో ప్రభుత్వం పార్కును ఏర్పాటు చేసింది. పార్కు ప్రధాన ముఖద్వారం తీర్చిదిద్దడంతో పాటు పిల్లలు కాలక్షేపానికి వివిధ రకాల ఆట వస్తువులు, మధ్యలో ఒక చిన్నపాటి హాట్‌ను సైతం ఏర్పాటు చేశారు. దీంతో ప్రతి రోజు సందర్శకులతో పాటు వీకెండ్ రోజుల్లో శని, ఆదివారాలతో పాటు పండుగ దినాల్లో వందల సంఖ్యల్లో పర్యాటకుల తాకిడి ఉంటుంది. కాగా, ప్రతి ఏడాది అటవీశాఖ ఆధ్వర్యాన వేలాది మొక్కలు నాటడంతో పాటు ప్రత్యేకంగా లోపల ఏర్పాటు చేసిన నర్సరీలో వివిధ ఔషధ మొక్కలు, నీడ, పూల తదితర మొక్కలు పెంచుతున్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే పార్కుకు వచ్చే వారికి పచ్చదనంతో ఆహ్లాదకర వాతావరణం పంచేవిధంగా తీర్చిదిద్దారు.

ఏదో ఒకరూపంలో ప్రమాదం..

అంతా బాగానే ఉన్నా.. ఏదో ఒక రూపంలో అగ్ని ప్రమాదానికి గురవుతూనే ఉంది. పంటలు సాగు చేసుకునేందుకు పార్కుకు చుట్టు పక్కల రైతులు వారి పొలాల్లో చెత్త కాలబెట్టే ప్రయత్నంలో చెలరేగిన మంటలదాటికి పార్కులోని ఎండుగడ్డికి నిప్పు అంటుకొని అగ్ని ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఫలితంగా పార్కులోని సుమారు 4 నుంచి 5వేల వరకు మొక్కలు, చెట్లు తగలబడుతున్నాయి. మంటల తాకిడికి చెట్లు వడపడినా.. వర్షం వచ్చినప్పుడు అవి చిగురిస్తాయని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. ఎంతైనా అగ్నిదాటికి వడబడినా మొక్కలు పెరగడం అనేది ప్రశ్నార్థకమే. పార్కులో గత ఏడాది జరిగిన అగ్ని ప్రమాదంలో మొక్కలు, చెట్లు దగ్ధమవడంతో పాటు మొక్కల పెంపకానికి వేసిన పైపులైన్లు, కొన్ని పరికరాలు సైతం కాలినట్లు తెలిసింది.

నాలుగైదేళ్లుగా ఇదే తంతు..

ఇదే తరహాలో గత నాలుగైదేళ్లుగా అగ్ని ప్రమాదాలు జరుగుతున్నా.. అధికారులు ముందస్తుగా ప్రమాదాన్ని పసిగట్టలేకపోతున్నారు. ప్రమాదాలకు గల కారణాలేమిటి? కారకులు ఎవరైనా ఉన్నారా? అని గుర్తించలేకపోతున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు తమకేమి పట్టనట్లు గమ్మున ఉండడంతో పాటు కనీసం ఉన్నతాధికారులకు ఫిర్యాదు కూడా చేయడం లేదు. ఇలా పట్టణ ప్రజలకు ఉపయోగపడేలా తీర్చిదిద్దిన పార్కులో అగ్ని ప్రమాదాల గండం గట్టెక్కించకపోతే ప్రతీ ఏడు పెంచిన మొక్కలు తుంచడమే అన్నట్లుగా అవుతుంది. ఇప్పటికైనా అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని పర్యాటకులు కోరుతున్నారు.

ఎంతో ఆహ్లాదకరం..



వీకెండ్‌లో కుటుంబ సమేతంగా పార్కుకు వచ్చిన వారికి పచ్చదనంతో ఎంతో ఆహ్లాదాన్ని పంచుతోంది. కానీ అగ్ని ప్రమాదాలకు గురవడం కొంత నిరుత్సాహం కలిగిస్తోంది. మరల ఇటువంటి ప్రమాదాలు తరచూ చోటు చేసుకుండా అధికారులు తగు రక్షణ చర్యలు తీసుకోవాలి.

– బుర్రా అశోక్, బ్యాంక్ ఉద్యోగి

పార్కు ఆకర్షణ కోల్పోతోంది..



పార్కులో అగ్నిప్రమాదాలు జరగకుండా ముందస్తుగా చుట్టూ రక్షణ చర్యలు తీసుకోవాలి. పార్కులో పెరిగిన మొక్కలు, చెట్లు ప్రతి వేసవిలో ఇలా తగలబడుతుంటే పార్కు ఆకర్షణ కోల్పోతుంది. దీనికి తోడు సెంటర్ డివైడర్‌తో కూడిన డబుల్ రోడ్డు నిర్మాణం చేస్తే పర్యాటకులకు మరింతగా ఉపయోగం ఉంటుంది.

– కూరపాటి ప్రశాంత్, చింతగుర్తి

చర్యలు తీసుకుంటున్నాం..



పార్కులో అగ్నిప్రమాదాలు జరగకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నాం. కానీ పార్కుకు చుట్టుపక్కల ఉన్న పొలాల్లో రైతులు పనులు చేసినప్పుడల్లా గాలి ప్రభావంతో మంటలు అంటుకొని ప్రమాదాలు జరుగుతున్నాయి. రైతులకు అవగాహన కల్పించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని చెపుతున్నాం.

– మండెపుడి వేణుమాధవ్, పార్కు సెక్షన్ అధికారి

ఉద్యోగుల సహకారం స్ఫూర్తిదాయకం



డిపాజిట్ బాండును అందజేస్తున్న ఖమ్మం డీఎం శ్రీనివాస్

ఖమ్మం మామిళ్లగూడెం: ఆర్టీసీ ఉద్యోగుల సహకారం స్ఫూర్తిదాయకమని ఖమ్మం డీఎం శ్రీనివాస్ అన్నారు. ఇటీవల చనిపోయిన ఆర్టీసీ కండక్టర్ దేవమణి పిల్లలకు ఖమ్మం డిపో ఉద్యోగులు జమచేసిన ఒక లక్ష రూపాయలు డబ్బును ఎస్బీఐలో జమ చేశారు. ఈ మేరకు ఆదివారం డిపాజిట్ బాండును ఖమ్మం డీఎం శ్రీనివాస్ చేతుల మీదుగా కుమారుడు ప్రణవతేజ్, కుమార్తె అశ్వితలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిపో సీఐ రామయ్య, టీటీఐ శ్రీనివాసరావు, జేవీలు, ఉద్యోగులు పి.అనిత, మల్లికాంబ, సులోమి, మూర్తి, ఉషా, శ్రీనివాసరావు, పిట్టల సుధాకర్, శ్రీనివాస్, గుండు మాధవరావు, నర్సింహారావు, కిరణ్, రామకృష్ణ, సరిత, భాగ్యలక్ష్మి, లక్ష్మి, కిరణ్మయి, ఆదిలక్ష్మి, శైలజ పాల్గొన్నారు.

పుస్తకావిష్కరణ

ఖమ్మం మామిళ్లగూడెం: ముస్లిం డిక్లరేషన్ పుస్తకాన్ని ఆదివారం ఖమ్మం జెడ్పీ మీటింగ్ హాలులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... ఖమ్మం అసెంబ్లీలో 50 వేలమంది ముస్లింలు ఉన్నారని, వారికి అవకాశం కల్పించాలని అన్ని పార్టీలకు విజ్ఞప్తి చేశారు. రెహమాన్, బాబా, పర్వీన్, సైదాఖాన్, సలీమ్‌పాషా, భద్రూనాయక్, నజీమా, ఖాసీం, నజీరుద్దీన్ పాల్గొన్నారు.

పొంగులేటిని కలిసిన ఎంపీటీసీ

నేలకొండపల్లి: టీపీసీసీ ప్రచార కమిటీ కోచైర్మన్‌గా నియమితులైన, ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డిని బోదులబండ ఎంపీటీసీ కట్టెకోల సుధాకర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆదివారం హైద్రాబాద్‌లో పొంగులేటి నివాసంలో కలిసి సన్మానించారు. మండలంలో బోదులబండ గ్రామంలో పర్యటన కు రావాలని అహ్వానించారు. నాయకులు అనంత్ నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

పోస్ట్ మాస్టర్‌కు సన్మానం

కామేపల్లి(కారేపల్లి): కామేపల్లి బ్రాంచ్ పోస్ట్ మాస్టర్‌గా పనిచేస్తూ ఇటీవల పదవీ విరమణ పొందిన నాగయ్యను ఆదివారం కామేపల్లిలో అధికారులు, గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. ఉపాధ్యాయ సంఘం నాయకులు లక్ష్మణ్ నాయక్, రామచంద్రయ్య, ఆంతోటి అచ్చయ్య, జర్పుల రామారావు, రాందాస్, అజ్మీర రాజు, లాలునాయక్, మహేందర్, వెంకటేశ్వర్లు, ప్రసాద్ పాల్గొన్నారు.

'ఓపీఎస్' పోస్టర్ల ఆవిష్కరణ

ఖమ్మంసహకారనగర్: పాత పెన్షన్ సాధన రథయాత్రకు తమ సంఘం పూర్తి మద్దతు ఉంటుందని పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు మోత్కూరి మధు తెలిపారు. ఆదివారం సంఘం కార్యాలయంలో ఓపీఎస్ సాధన సంకల్ప రథయాత్ర వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ.. ఉద్యోగ విరమణ అనంతరం పెన్షన్ పొందటం ఉద్యోగి హక్కు అన్నారు. పాత పింఛన్ పునరుద్ధరించాలని ఆగస్టు 12న హైదరాబాద్‌లో జరగనున్న ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.రంగారావు, టీఎస్ సీపీఎస్ఈయూ జిల్లా అధ్యక్షులు చంద్రకంటి శశిధర్, నాయకులు రామగోపి, ఉపేందర్, కళాదాసు, షరీఫ్, రమణ తదితరులు పాల్గొన్నారు.

గుడిసెలు కూల్చివేత దారుణం

ఖమ్మంఅర్బన్: ఖమ్మం నగరంలోని వెలుగుమట్ల గుట్టపై పేద ప్రజలపై పోలీసులు, ప్రభుత్వ అధికారులు దౌర్జన్యంగా గుడిసెలను కూల్చివేత దారుణమైన ఘటనమని ఓపీడీఆర్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.విజయేందర్‌రావు, ఉపాధ్యక్షుడు జతిన్‌కుమార్‌లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వెలుగుమట్ల భూదాన భూమి 62 ఎకరాలు ఉందని, ఈ భూములపై పేదలు 15ఏళ్లుగా హక్కులు సాధించుకుని ఇళ్ల నిర్మాణానికి పోరాటం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ విషయంలో ప్రభుత్వానికి, అధికారులకు ఎన్నిసార్లు వినతి పత్రాలు ధర్నాలు చేసినా, హైకోర్టు జోక్యం చేసుకున్నా న్యాయమైన సమస్య పరిష్కారంలో ప్రభుత్వం విఫలం అయిందనని తెలిపారు. పేద ప్రజల వ్యతిరేక విధానాన్ని ఓపీడీఆర్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు, అక్రమ అరెస్టులను ఆపాలని పేర్కొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని పలు డివిజన్లలో గుడిసెల్లో నివాసం ఉంటున్న పేదలకు బియ్యం, నిత్యావసర సరుకులు, విద్యార్థులకు నోట్ పుస్తకాలను పల్లా కిరణ్ ఆధ్వర్యంలో ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాలకు అన్ని విధాలుగా సేవ చేయడం ఎంతగానో తృప్తి ఇచ్చిందన్నారు. కరోనా సమయంలో అన్ని వర్గాల ప్రజలకు సేవలందించడం జరిగిందన్నారు.

దరఖాస్తు చేసుకున్న వారందరికీ రుణాలివ్వాలి

తిరుమలాయపాలెం: బీసీ చేతి వృత్తిదారుల రుణాలకు దరఖాస్తు చేసుకున్న వారందరికీ రుణాలు మంజూరు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని దమ్మాయిగూడెంలో జరిగిన పార్టీ జోనల్‌స్థాయి సమావేశంలో మాట్లాడారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న వారందరికీ రుణాలు మంజూరు చేసి చేతి వృత్తులను ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుల్లూరి నాగేశ్వరరావు, కోటయ్య, గోపోజు రవి, ఉపేందర్ పాల్గొన్నారు.

ప్రతీ దళిత కుటుంబానికి 'దళితబంధు' ఇవ్వాలి

తిరుమలాయపాలెం: అర్హులైన ప్రతీ దళిత కుటుంబానికి దళితబంధు ఇవ్వాలని కేవీపీఎస్ డివిజన్ నాయకులు పాపిట్ల సత్యనారాయణ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని కాకరవాయి, ముజాహిదిపురం, జూపెడ, పైనంపల్లి, రఘునాథపాలెం, రాజారం గ్రామాలలో దళిత కాలనీలలో ఉన్న సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేష్, వీరస్వామి, ముత్తయ్య, చిరంజీవి, పాపయ్య తదితరులు పాల్గొన్నారు.

'కేంద్ర' పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి



ఖమ్మం మామిళ్లగూడెం: సమావేశానికి హాజరైన బీజేపీ నాయకులు



నేలకొండపల్లి: బౌద్ధక్షేత్రం వద్ద నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం: దేశ ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలో పేద ప్రజలకు అందిస్తున్న కేంద్ర సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ కోరారు. జాతీయ పార్టీ పిలుపు మేరకు ఆదివారం ఖమ్మంలోని వెలుగుమట్ల పార్కులో నిర్వహించిన టిఫిన్ బాక్స్ మీటింగ్ నిర్వహించారు. నాయకులు, కార్యకర్తలు వారి ఇండ్లనుండి భోజనాన్ని టిఫిన్ బాక్సుల్లో తీసుకొని వచ్చి అందరితో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాబోయే రోజుల్లో ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో బీజేపీ ప్రజా సమస్యలపై ఏవిధంగా పోరాటం చేస్తుందన్నారు. అందరితో కలిసి భోజనం చేయటం ద్వారా నాయకుల మధ్య ఆత్మీయత, వ్యక్తిగత జవాబు దారితనం పెరుగుతుందన్నారు. ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు ఉప్పల శారద, జిల్లా ప్రధాన కార్యదర్శి రుద్ర ప్రదీప్, లీగల్ సెల్ నాయకురాలు శ్రీదేవి, అనిత, వెంకట్, భద్రం, పాపారావు, దాస్, ఆచంటి కోటేశ్వరావు, సుగుణ, నీలిమ, డీకొండ శ్యామ్, నరేష్, శ్రీనివాస్, ప్రతాప్, కార్తీక్, ఫణికుమారి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

నియంత పాలనకు త్వరలోనే చరమగీతం..

నేలకొండపల్లి: కేసీఆర్ నియంత పాలనకు త్వరలోనే చరమగీతం పాడనున్నట్లు బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని బౌద్ధక్షేత్రం వద్ద ఆదివారం బీజేపీ సద్దుల సమావేశాన్ని నిర్వహించారు. ఆటా, పాటలతో సందడి చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు... దళితబంధు పథకంతో దళితుల మధ్య చీలికలు పెడుతున్నారన్నారు. బీఆర్ఎస్ జెండా మోసే కార్యకర్తలకు ఒక్కరికి ఇద్దరికి ఇచ్చి దళితులకు అందరికి ఇచ్చినట్లు గొప్పలు చెప్పుకోవటం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నరేందర్‌రావు, జిల్లా ఉపాధ్యక్షుడు వేణుగోపాలరెడ్డి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు అనంతు ఉపేందర్‌గౌడ్, నాయకులు సుదర్శన్, కోటి హనుమంతరావు, మల్లారెడ్డి, ప్రసాద్, మోహినుద్దీన్, రాంబాబు, సాగర్, వెంకన్న, బానియా నాయక్, గుండె ఉపేందర్, కాసాని ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

తలసేమియా నిర్మూలనే లక్ష్యం



బాబుకు స్వాగతం పలుకుతున్న సంస్థ బాధ్యులు, తలసేమియా చిన్నారులు

ఖమ్మంవైద్యవిభాగం: సమాజంలో ప్రమాదకరంగా మారుతున్న తలసేమియా వ్యాధి నిర్మూలించడమే లక్ష్యంగా తమ సంస్థ కృషి చేస్తోందని సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ కోశాధికారి ప్రొద్దుటూరి రవిచందర్, డాక్టర్ ఆర్.నారాయణమూర్తిలు అన్నారు. తలసేమియాతో బాధపడుతున్న డోర్నకల్ మండలానికి చెందిన చిన్నారి డి.బాబు సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా బెంగుళూరులో బోన్ మ్యారో వైద్య చికిత్స చేయించుకుని, విజయవంతం కావడంతో పూర్తి ఆరోగ్యంతో ఆదివారం తిరిగి ఖమ్మం చేరుకున్నాడు. ఈ మేరకు చిన్నారికి సంస్థ బాధ్యులు, వైద్యులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా రితన్య ఆస్పత్రిలోని తలసేమియా డేకేర్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. చికిత్సకు సుమారు రూ.15 లక్షలు ఖర్చు అవుతుందని, సంస్థ తరపున రూ.3 లక్షలకు చేయిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికీ సంస్థ ద్వారా ఐదుగురికి ఈ చికిత్స విజయవంతంగా అందిచామన్నారు. చిన్నారికి స్వాగతం పలికన వారిలో సంస్థ బాధ్యులు పి.ఉదయ్‌భాస్కర్, పి.అనిత, ఎన్.ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ సాధనకు ఉద్యమించాలి



పోస్ట్‌కార్డు వినతులతో నాయకులు

ఖమ్మం మామిళ్లగూడెం/ ఖమ్మంఅర్బన్: మున్నూరుకాపు ఫైనాన్స్ కార్పొరేషన్ లక్ష్యసాధనగా ఉద్యమించాలని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆకుల గాంధీ పిలుపునిచ్చారు. ఆదివారం నగరంలోని మూడో డివిజన్ బల్లేపల్లి పరిధిలో సంఘం రాష్ట్ర పిలుపు మేరకు పోస్టుకార్డుల ఉద్యమంలో భాగంగా జరిగిన సమావేశంలో మాట్లాడారు. కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ మున్నూరుకాపులు సీఎంకు సమస్య చేరేలా వినతిపత్రాలతో నిరసన తెలపాలన్నారు. జనాభా దామాషా ప్రకారం రాజకీయ, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో మున్నూరు కాపులు అత్యంత వెనుకబడి ఉన్నారన్నారు. ప్రతీ జిల్లాలో మున్నూరుకాపు విద్యార్థులకు ప్రత్యేక హాస్టళ్లకు ఎకరం స్థలం కేటాయించి, రూ.2 కోట్ల నిధులు మంజూరు చేయాలని సూచించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని పోస్టు కార్డులో పోస్టుబాక్స్‌లో వేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెసిడెంట్ కోరేం ఉప్పలయ్య, కార్యదర్శి శ్రీనివాసరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ రాకుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి



మాట్లాడుతున్న మస్తాన్

ఖమ్మంమయూరిసెంటర్: ప్రభుత్వ సంక్షేమశాఖ వసతిగృహాలు, గురుకులాల్లో నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి జి.మస్తాన్ డిమాండ్ చేశారు. ఆదివారం ఖమ్మంలో సంఘం ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అసౌకర్యాల మధ్య ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన జరుగుతుందన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాగర్, ప్రభు, అర్జున్, గోపి తదితరులు పాల్గొన్నారు.

సన్నాహక సమావేశం

ఖమ్మం సహకారనగర్: నగరంలోని శాంతినగర్ హైస్కూల్, జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించనున్న నేపథ్యంలో ఆదివారం నగరంలోని కొల్లిపాక ఫంక్షన్‌హాలులో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు బస్కీ నాయక్, పులిపాటి ప్రసాద్, మగ్బుల్, కర్నాటి కృష్ణ తదితరులు మాట్లాడుతూ... సన్నాహక సమావేశానికి పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరవ్వాలన్నారు. ఈ సందర్భంగా అప్పటి ఉపాధ్యాయుడిని ఘనంగా సన్మానించారు. తౌఫిక్, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా బోనాల జాతర



బోనాల ఊరేగింపులో మేయర్ పునుకొల్లు నీరజ తదితరులు (ఇన్‌సెట్) శివసత్తుల నృత్యాలు

ఖమ్మంగాంధీచౌక్: ఆషాడ మాస బోనాల జాతర ఆదివారం నగరంలో సంబురంగా నగరంలోని కాల్వొడ్డు ప్రాంతంలోని 47, 48 డివిజన్లలో సాంప్రదాయ పద్ధతుల్లో జరుపుకున్నారు. శివసత్తుల విన్యాసాలు బోనాల వేడుకల్లో ప్రత్యేకంగా నిలిచాయి. ఈ సందర్భంగా మేయర్ పునుకొల్లు నీరజ బోనాల శోభయాత్రను ప్రారంభించి మాట్లాడుతూ.. తెలంగాణ సాంప్రదాయాలతో బోనాల పండుగను జరుపుకోవటం సంతోషంగా ఉందన్నారు. సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, 47, 48 డివిజన్ల కార్పొరేటర్లు మాటేటి అరుణ నాగేశ్వరరావు, తోట గోవిందమ్మ రామారావు, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ నాగేశ్వరరావు పీఏ రవికిరణ్‌లు కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సదర్భంగా ప్రజాప్రతినిధులను నిర్వహకులు మాటేటి కిరణ్, మల్లేశం, జానీ తదితరులు సత్కరించారు.